క్లుప్తంగా

ఎస్సైని కలిసిన ఫొటోగ్రాఫర్లు



నెక్కొండ: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్థానిక ఎస్సై మహేందర్‌ను బుధవారం మండల ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణు ఆధ్వర్యంలో ఎస్సైని శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో సంఘం కోశాధికారి వినోద్, సభ్యులు రాజేందర్, వెంకటేశ్వర్లు, రఘువీర్, సతీష్, క్రాంతి, రాము, కిట్టు, మహేందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గట్టికల్ గ్రామ అధ్యక్షుడిగా సంతోష్

రాయపర్తి: మండలంలోని గట్టికల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మేరుగు సంతోష్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన సంతోష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎంపిక చేసినందుకు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, బద్దం రంగారెడ్డి, పుల్లూరి వెంకన్న, కందుకూరి కృష్ణ, వెంకటరాజం, రామ్మూర్తి, వెంకన్న, లక్ష్మణ్, బిక్షపతి, సత్యనారాయణ,రాము, లింగమూర్తి తదితరులు సంతోష్‌ను సన్మానించారు.

ఎంఈయూ జిల్లా అధ్యక్షుడిగా సాంబయ్య



గీసుకొండ: గ్రేటర్ వరంగల్‌లోని 15వ డివిజన్ మొగిలిచర్లకు చెందిన గనిపాక సాంబయ్యను మాదిగ హక్కుల దండోరా అనుబంధ సంఘం మాదిగ ఎంప్లాయీస్ యూనియన్ (ఎంఈయూ) జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యాడు. బుధవారం దండోరా ఉమ్మడి జిల్లా అధ్యక్షు డు జి. ప్రదీప్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ సాంబయ్య మాదిగ ఉద్యోగుల హక్కుల కోసం పోరాడాలని సూచించారు.

రామలింగేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ



సంగెం: మండలంలోని కుంటపల్లి శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా కందకట్ల నరహరి, అధ్యక్షుడిగా ఇందూరి శివారెడ్డి, ఉపాధ్యక్షులు చిర్ర ఆనంద్, మినుముల రాజు, కాగితాల జగన్నాథాచారి, జున్న రమేష్, పులిపాటి మధు, కపిల కుమారస్వామి, పోలబోయిన పైడి, ఎనబోతుల లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి జున్న దేవేందర్, సంయుక్త కార్యదర్శులు బొల్ల మల్లేష్, ఎనబోతుల అనిల్, జున్న యాకయ్య, కాగితాల శేఖర్, పెంతల నగేష్, రౌతు రమేష్, పుల్ల సతీష్, కోశాధికారులు ఎలుకుర్తి రవికుమార్, జక్క వేణు, జున్న శ్రీను, కడుదూరి సురేందర్, చిర్ర సునీల్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

'సఖి'పై మహిళలకు అవగాహన



గీసుకొండ: మండలంలోని ఊకల్, బొడ్డుచింతలపల్లి గ్రామాల్లోని పాదుపు సంఘాల మహిళలకు సఖి కేంద్రం వారు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల రక్షణ చట్టాలు, గృహహింస నిరోధక చట్టం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సఖి కౌన్సిలర్ సుధ, వీఓఏలు సునంద, సునీత, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

సూర్యాపేట తండాలో ఠానూనాయక్ వర్ధంతి

చెన్నారావుపేట: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, దున్నేవాడిదే భూమి అని నినాదంతో రజాకార్ల చేతిలో వీరమరణం పొందిన జాటోతు ఠానూనాయక్ 74 వర్ధంతిని బుధవారం మండలంలోని సూర్యాపేట తండాలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గోర్ సేన అధ్యక్షుడు ధారావత్ కిషన్‌గోర్ సిక్వాడి, జిల్లా అధ్యక్షుడు బోడ కిషన్‌నాయక్‌లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఉప సర్పంచ్ డి.శోభన్, మాజీ ఎంపీటీసీ భద్రు, డీలర్ రఘు, గుగులోతు సుమన్, భరత్, అంగన్‌వాడీ టీచర్ సునీత, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వందశాతం వసూళ్లే లక్ష్యంగా కృషి

● మున్సిపల్ కమిషనర్ జోనా



పన్నులు వసూలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ జోనా, అధికారులు

వర్ధన్నపేట: మున్సిపాలిటీలో నూటికి నూరు శాతం పన్నుల వసూళ్లే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఇందుకు పట్టణ ప్రజలు సహకరిస్తున్నారని మున్సిపల్ కమిషనర్ ఇ.జోనా అన్నారు. బుధవారం పట్టణంలో పన్నుల వసూళ్ల ప్రక్రియను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జోనా మాట్లాడుతూ అధికారులకు ప్రతి రోజు రూ.50 వేల చొప్పున టార్గెట్ ఇచ్చి గత 3 నెలల నుంచి రెవెన్యూ విభాగంలో ఉన్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వార్డు అధికారులు, బిల్‌కలెక్టర్ ప్రతి రోజు ఉదయం 8 నుంచి రాత్రి 7 గంటల వరకు తిరుగుతూ పన్నులు వసూలు చేస్తున్నారన్నారు. తాను బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి 2023–24 ఇంటి పన్నులు వసూలు రూ.18 లక్షలు వసూలు చేయడం జరిగిందన్నారు. నేటి వరకు ఇంటి పన్నులు రూ.45 లక్షలు వసూలు చేయడం జరిగిందన్నారు. 2023–24 ఇంటి పన్నుల డిమాండ్ రూ. 56 లక్షలు కాగా నేటి వరకు రూ.45 లక్షలు వసూలైనట్లు తెలిపారు.

విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నవీన్

నర్సంపేట: నేటి పోటీ ప్రపంచంలో నిర్దేశిత పాఠ్యాంశాలతో పాటు విద్యార్థులు వివిధ రకాల నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అన్నారు. పట్టణంలోని డిగ్రీ కళాశాలలోని ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో బుధవారం కమ్యూనికేషన్స్ స్కిల్ ఇన్ ఇంగ్లిష్ సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వివిధ నైపుణ్యాలలో కమ్యూనికేషన్ స్కిల్స్ అనేవి చాలా ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇంటర్వ్యూలలో కమ్యూనికేషన్ స్కిల్స్ ముఖ్యపాత్రను దృష్టిలో పెట్టుకొని కళాశాల ఆంగ్ల విభాగంలో సర్టిఫికెట్ కోర్స్ అందిస్తుందని తెలిపారు. డాక్టర్ ఎ.శ్రీనాథ్ మాట్లాడుతూ సర్టిఫికెట్ కోర్సులో 30 గంటల కోర్సుగా తయారు చేశామని, ఇందులో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించడానికి అవసరమయ్యే అన్ని అంశాలు నేర్చుకునే విధంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్, కోర్సు సమన్వయకర్త డాక్టర్ ఎ.శ్రీనాథ్, తోట రమేష్, డాక్టర్ బి.విష్ణుకుమార్, డాక్టర్ ఐ.శివనాగశ్రీను, ఎం.సమ్మయ్య, డాక్టర్ జె.లకన్‌సింగ్, డాక్టర్ బి.రమేష్, డాక్టర్ జి.ప్రసూన, పి.త్యాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలి



ఖానాపురం: విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. మండలంలోని అశోక్‌నగర్‌లో బుధవారం సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సైనిక పాఠశాలలో గతంలో ప్రిన్సిపాల్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ప్రిన్సిపాల్‌ను నియమించాలని ఏబీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో అనేకమార్లు ఉన్నతాధికారులరు ఫిర్యాదులు చేయడం జరిగిందన్నారు. ఉన్నతాధికారులు ప్రిన్సిపాల్‌ను నియమించడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిత్యపర్యవేక్షణ ఉండే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏబీఎస్‌ఎఫ్ బాధ్యులు ప్రశాంత్, శ్రీకాంత్, వినయ్, రాజు, రవీందర్, ప్రసాద్, రఘు పాల్గొన్నారు.

తాగునీటి కష్టాలు తీర్చేందుకు కృషి



బోరు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

నర్సంపేట రూరల్ : వేసవిలో తాగునీటి కష్టాలు తీర్చేందుకే బోర్‌ను ప్రారంభించినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్, ఎస్సీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొర్ర శోభన్ అన్నారు. మండలంలోని పర్శనాయక్‌తండాలో వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సీడీఎఫ్ నిధుల నుంచి రెండు బోర్లను మంజూరు చేయగా వాటికి మోటార్లు బిగించి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అందరికీ ఎల్లవేళలా తోడుగా ఉంటామని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకే వేసవిలో నీటి ఎద్దడి రావద్దనే ఉద్దేశ్యంతో బోర్లు వేయించారన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొర్ర క్రాంతికుమార్, గిరిజన సంక్షేమ శాఖ మాజీ డైరెక్టర్ కొర్ర రాజన్న నాయక్, మాజీ ఎంపీటీసీ అజ్మీరా శంకర్ నాయక్, కొర్ర సాంబ య్య, రాజశేఖర్, రాహుల్, కిషన్, చందావత్ సమ్మయ్య, చేతన్, రూప్‌సింగ్, రాంజీ నాయక్ కారోబార్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

సంగెం: రైతులు తమ పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తుగా నివారణ టీకాలు వేయించి పశు సంపదను కాపాడుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు అన్నారు. మండలంలోని నర్సానగర్‌లో బుధవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గోపాలమిత్రలు కమలాకర్, బాబు, జితేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా పోషణ్ పక్వాడా వేడుకలు



చెన్నారావుపేట: అమీనాబాద్‌లో ర్యాలీ తీస్తున్న టీచర్లు



రాయపర్తి : పోషకాహారంపై ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపర్‌వైజర్ సత్యవతి

చెన్నారావుపేట: మండలంలోని తిమ్మరాయినిపహాడ్, అమీనాబాద్ సెక్టార్ పరిధిలోని ఎల్లాయగూడెం, కందిగడ్డ తండా, బాపునగర్, మామిండ్లపల్లిలోని అంగన్‌వాడీ సెంటర్లలో బుధవారం పోషణ్ పక్వాడా కార్యక్రమాలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను సూపర్‌వైజర్లు మంజుల, రాధలు చేయించారు. తల్లులకు, చిన్నారులకు, గర్భిణులకు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రాయపర్తి: మండలంలోని తిర్మలాయపల్లి అంగన్‌వాడీసెంటర్‌లో బుధవారం పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సూపర్‌వైజర్ సత్యవతి తెలిపారు. ఈ సందర్భంగా పోషకాహారంపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. పోషకాహారాన్ని వినియోగించుకునేలా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఉపాధ్యాయులు శ్రీలత, వసంత, లలిత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించాలి



నల్లబెల్లి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న ధరణి పోర్టల్ ద్వారా రైతుల భూముల క్రయవిక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించాలని దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు. ఈ మేరకు స్థానిక డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ ఎన్నికలకోడ్ సాకుతో భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిపివేయడం సరైంది కాదన్నారు.

'ఉపాధి హామీ'ని సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ రవీందర్

సంగెం: ఉపాధిహామీ పథకంలో ప్రతి కుంటుంబం వంద రోజుల పనిదినాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీఓ రవీందర్ అన్నారు. బుధవారం మండలంలోని పోచమ్మతండాలో సంధ్యారాణి గ్రామైక్య సంఘం సభ్యులకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంపై కూలీలకు అవగాహన సదస్సును నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకుని వృద్ధిలోకి రావాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఎఫ్ఏ దేవ్‌సింగ్, సీసీ బొజ్జ సురేష్, వీఓఏ సంధ్యారాణి, మహిళ సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

నేడు శ్రీలక్ష్మీ నర్సింహస్వామి కల్యాణ మహోత్సవం

చెన్నారావుపేట: మండలంలోని కోనాపురం గ్రామ శివారులో ఊరగుట్టపై వెలిసిన శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి కల్యాణమహోత్సవాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు శివకృష్ణాచార్యులు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉగాది పండుగ వరకు వేడుకలు జరుగుతాయని తెలిపారు. వేడుకలను రాత్రి 7.30 గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. జాతర 25 సోమవారం వైభవంగా ప్రారంభమవుతుందన్నారు. రథోత్సవం 29న ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలన్నారు.. వేడుకలకు ఏర్పాటు పూర్తి చేసినట్లు వెల్లడించారు.

సంచార పశువైద్యశాల వాహనాల తనిఖీ



సిబ్బందితో భగీష్‌మిశ్రా

వర్ధన్నపేట: వర్ధన్నపేట పట్టణంలో బుధవారం పశుసంచారవైద్యశాల 1962 వాహనాలను ప్రాజెక్టు సమన్వయకర్త డాక్టర్ భగీష్‌మిశ్రా ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. వాహనాల్లో పరికరాలు, మందులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు చేశారు. మూగజీవాల వైద్యసేవల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. సిబ్బంది అందిస్తున్న సేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది ఎల్లప్పుడు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ పి.శివకుమార్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ రాము, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



చెన్నారావుపేట: మండల కేంద్రంలోని జాగృతి స్కూల్‌లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు ఉపాధ్యాయుల వేషధారణలో తరగతి గదుల్లో బోధించిన తీరు ఆకట్టుకుంది. కరస్పాండెంట్‌గా పిట్టల అనన్యత, హెచ్‌ఎంగా హంస అక్షయ్య, డీ ఈఓగా సుశాంత్, ఎంఈఓగా సాయి జ్యోతి, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. వేడుకల్లో ఈగ సత్యనారాయణ, హెచ్‌ఎం గోదాదేవి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

నల్లబెల్లి: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు బొద్దురెడ్డి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి అండగా నిలవాలన్నారు. అనంతరం ఆ పార్టీ మండల కార్యవర్గాన్ని నియమించినట్లు ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా తడుక వినయ్, బచ్చు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా పెరుమాండ్ల శ్రీనివాస్, వల్లే రమేష్, కార్యదర్శులుగా కొలిపాక దేవేందర్, పున్నం కృష్ణమూర్తి, గిరిజనమోర్చా మండల అధ్యక్షుడు మాలోత్ అనిల్, దళితమోర్చా మండల అధ్యక్షుడు కామెర పాపయ్య, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు పాలేటి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఈర్ల సరిత, యువమోర్చా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సుదగాని ప్రమోద్, పరిపాటి సాయిలును నియమించినట్లు పేర్కొన్నారు.

డీసీ తండాను మున్సిపాలిటీ నుంచి తొలగించాలి



డీసీ తండాలో ఆందోళన చేస్తున్న గిరిజనులు

వర్ధన్నపేట: వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో కలిపిన డీసీ తండాను తిరిగి వేరు చేయాలని బుధవారం తండావాసులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీసీతండా గ్రామ పంచాయతీగా ఉన్న తమ తండాను రాజకీయ నాయకులు తమ స్వార్థప్రయోజనాల కోసం మున్సిపాలిటీలో విలీనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్ల నుంచి తండాలో ఎలాంటి మౌలిక వసతులు, రోడ్లు, డ్రెయినేజీలు, వీధి దీపాలు తాగునీటి సౌకర్యం లేకుండా పోయిందన్నారు. తాము ఇల్లు నిర్మించుకోవాలన్న సవాలక్ష పేచీలు పెడుతున్నారని, పన్నులు చెల్లించలేని స్థితిలో ఉన్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ఇబ్బందులను గుర్తించి మున్సిపాలిటీ నుంచి డీసీ తండాను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజనులు ఆంగోతు తారాబాయి, భూక్య చిలుకమ్మ, భూక్యా సోనీ, సుశీల, బుజ్జి, హర్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల ఆత్మబంధువు గురువయ్య



సంతాప సభలో మాట్లాడుతున్న వాసుదేవరెడ్డి

దుగ్గొండి: సీపీఎం కార్యకర్తగా, నాయకుడిగా సొసైటీ చైర్మన్‌గా బీరం గురువయ్య అన్నదాతల శ్రేయస్సు కోసం పనిచేసి ఆత్మబంధువుగా నిలిచారని సీపీఎం ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి సారంపల్లి వాసుదేవరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేటకు చెందిన సీపీఎం నాయకుడు బీరం గురువయ్య వారం రోజుల క్రితం మృతి చెందాడు. బుధవారం సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పోరాడిన వారు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచి ఉంటారన్నారు. ఏ ఆశయం కోసం గురువయ్య ఎర్రజెండాను పట్టుకున్నాడో ఆ జెండాను సమున్నతంగా నిలబెడతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, భూక్యా సమ్మయ్య, నమిండ్ల స్వామి, పుచ్చకాయల కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, భాస్కర్, అక్కపల్లి సుధాకర్, మాలోతు చంద్రు, వీరాచారి, మొగిలి, గురువయ్య కుమారులు పాల్గొన్నారు.

అందరిని కలుపుకొని పోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ అప్సర్

వర్ధన్నపేట: కాంగ్రెస్ పార్టీని గ్రూపులుగా విభజించి ప్రతిపక్ష పార్టీలకు చులకన కాకుండా అందరిని కలుపుకొని పోయి, పని చేసిన కార్యకర్తలను గుర్తించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును వేడుకుంటున్నామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండీ అప్సర్, కొండేటి బాలకృష్ణ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేతో సుమారు ఐదు నెలలు కష్టపడి పనిచేశామని, అయినా తమను గుర్తించకపోవడం విచారకరమన్నారు. అందరితో సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటే ఎవరికి ఎలాంటి బాధ ఉండదన్నారు. కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై తాము ఆందోళన వ్యక్తం చేస్తున్నామే తప్ప పార్టీకి కాదన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వరదరాజేశ్వర్‌రావుపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని ఆయన తమను ఉసికొల్పడం నిజం కాదన్నారు. సమావేశంలో నాయకులు చిదురాల కుమారస్వామి, మంజూర్, వడ్లకొండ ఎల్లగౌడ్, ఆంగోతు లచ్చిరాం, జగన్, వెంకటనర్సు, బంగారు సదానందం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



రాయపర్తి: మధును పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



సంగెం: మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రబృందం



దుగ్గొండి: ఆర్థికసాయం అందిస్తున్న చిన్ననాటి మిత్రులు

రాయపర్తి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధును మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి ఉన్నారు. అలాగే మండలంలోని మైలారం గ్రామానికి చెందిన నారోజు ఉపేంద్రాచారి ఇటీవల మృతి చెందగా బుధవారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి బియ్యం అందించారు. పరామర్శించిన వారిలో మండల నాయకులు యాదగిరి, వెంకట్‌రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, నర్సయ్య, యాకయ్య ఉన్నారు.

రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి

చెన్నారావుపేట: ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందిన మండలంలోని బోజేర్వు గ్రామానికి చెందిన గీత కార్మికుడు దీకొండ నాగేశ్వర్‌రావుగౌడ్ కుటుంబానికి ప్రభుత్వం రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య, దొమ్మటి పురుషోత్తంగౌడ్, కత్తి స్వామి, బండి రమేష్, బొడిగె నరేందర్, బుర్ర సుదర్శన్, ఉన్నారు.

మిత్రుడికి ఆర్థికసాయం

సంగెం: మండలంలోని పల్లారుగూడ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు పోడేటి ప్రశాంత్ తండ్రి సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం బీఆర్‌ఎస్ యువతరం సభ్యులు రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. అందజేసిన వారిలో పెండ్లి పురుషోత్తం, మునుకుంట్ల చంద్రశేఖర్, చిర్ర రాజ్‌కుమార్, అశోక్, చిర్ర సాంబరాజు, ముజ్జిగ, తదితరులు ఉన్నారు.

దుగ్గొండి : మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన బాగాయతి రాంబాబు తండ్రి అయిలయ్య ఇటీవల మృతి చెందాడు. ఈమేరకు రాంబాబు చిన్ననాటి మిత్రులు 1994–95 నాచినపల్లి ఉన్నత పాఠశాల టెన్త్ బ్యాచ్ విద్యార్థులు రూ. 18వేల ఆర్థిక సాయాన్ని బుధవారం మిత్రుడికి అందించారు. అందజేసిన వారిలో గోవర్ధన్, మహేందర్, జితేందర్, పూర్ణచందర్, కరుణాకర్, కవిత ఉన్నారు.



రాయపర్తి : బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట : మృతుడి అంత్యక్రియల్లో పాల్గొన్న రమేష్‌గౌడ్